క్లుప్తంగా

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి



పనులు పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఖానాపూర్: గ్రామాల్లో పారిశుధ్యంపై పంచాయతీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో రత్నాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తర్లపాడ్ పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. పన్నుల వసూలు వందశాతం పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యదర్శి సురేశ్ తదితరులున్నారు.

విస్తరాకుల తయారీపై అవగాహన

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం మోదుగ విస్తరాకుల తయారీపై ఈడీఐఐ యాక్సెంచర్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఏపీఎం రాజారాం మాట్లాడుతూ.. ప్లాస్టిక్ ప్లేట్లతో కలిగే అనర్థాలను వివరించారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఆర్థిక ప్రగతి సాధించాలని మహిళలకు సూచించారు. ఈడీఐఐ మాస్టర్ ట్రైనర్ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి మౌనిక, మాజీ సర్పంచ్ బాలవ్వ, సీఆర్టీ మండల కోఆర్డినేటర్ పుణ్యానాయక్, సీసీ నర్సయ్య, లచ్చన్న, తదితరులున్నారు.

ఆర్టీసీ డిపోలో వైద్య పరీక్షలు



పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

నిర్మల్‌టౌన్: జిల్లాకేంద్రంలోని డిపోలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆధ్వర్యంలో శుక్రవారం 90 మంది ఆర్టీసీ ఉద్యోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా డయాబెటిస్, హైపర్‌టెన్షన్ స్క్రీనింగ్, ఈసీజీ, టుడికో పరీక్షలను డాక్టర్లు ప్రమోద్ చంద్రారెడ్డి, దామెర్ రాములు, ముఖేశ్, ప్రసాద్, దయాకర్‌యాదవ్, శ్రీనివాస్, ప్రభాకర్‌రావు, వేణుగోపాలకృష్ణ, ప్రవీణ్ చేశారు. డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి, డాక్టర్లు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



క్యాంటిన్ ప్రారంభిస్తున్న ఆనంద్‌రావ్ పటేల్

తానూరు: మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌రావ్ పటేల్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఐకేపీ, మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళాశక్తి క్యాంటిన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పుండలిక్, మాజీ ఎంపీపీ బాశెట్టి రాజన్న, మాధవ్‌రావ్ పటేల్, పోతారెడ్డి, ఐకేపీ ఏపీఎం నారాయణ్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో గంగాధర్, ఐకేపీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచండి



వంట పరిశీలిస్తున్న ఎంపీడీవో

లోకేశ్వరం: పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. శుక్రవారం మండలంలోని గడ్‌చాంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఎంపీడీవో సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని పేర్కొన్నారు. వారి వెంట ఎంపీఈవో సోలమాన్‌రాజ్, ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

ఫ్యాక్టరీ పూర్తిగా తరలించాలి



పూజలు చేస్తున్న భక్తులు

దిలావర్‌పూర్: మండల కేంద్రమైన దిలావర్‌పూర్, గుండంపల్లి గ్రామాల నడుమ తలపెట్టిన ఇథనాల్ ఫ్యాక్టరీని పూర్తిగా తరలించేలా చూడాలని గుండంపల్లి మహిళలు అమ్మవారిని వేడుకున్నారు. గ్రామానికి చెందిన సుమారు 100 మందికిపైగా మహిళలు, గ్రామ యువకులు ఫ్యాక్టరీ పరిసరాల్లో రైతు పంటచేలో ఉన్న దుర్గాదేవి ఆలయానికి శుక్రవారం కాలినడకన వచ్చారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఇథనాల్ ఫ్యాక్టరీని తరలించేలా చూడాలని వేడుకున్నారు. ఫ్యాక్టరీ పనులు ప్రారంభిస్తే మళ్లీ ఉద్యమిస్తామని అమ్మవారి సమక్షంలో ప్రతిజ్ఞ చేశారు.



నర్సాపూర్(జి)లో అంబేడ్కర్ విగ్రహం వద్ద డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, నాయకులు



లక్ష్మణచాంద: కనకాపూర్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు



భైంసారూరల్: వాలేగాం ప్రాథమిక పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



సోన్ : న్యూవెల్మల్‌లో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

అంబేడ్కర్‌కు ఘన నివాళి

జిల్లావ్యాప్తంగా శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు మహనీయుడి విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. అనంతరం దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. – సాక్షి, నెట్‌వర్క్



ఖానాపూర్‌లోని బస్టాండ్ సమీపంలో అంబేడ్కర్ వర్ధంతి నిర్వహిస్తున్న నాయకులు



నిర్మల్ ట్యాంక్‌బండ్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



భైంసాలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



సారంగాపూర్: చించోలి(బి) అంబేడ్కర్‌చౌక్ వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కడెంలో విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



కుంటాలలో జెండా ఆవిష్కరణలో..



ముధోల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



లోకేశ్వరంలో నివాళులర్పిస్తున్న నాయకులు



తానూరు పోలీస్‌స్టేషన్‌లో..

అతిథి అధ్యాపకుల కోసం దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపూర్: మండలంలోని మస్కాపూర్ కేజీబీవీలో భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం సబ్జెక్టులను తాత్కాలికంగా బోధించేందుకు ఎంఎస్సీ, బీఈడీ అర్హత కల్గిన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని ఎస్‌వో సునీతరాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి, అర్హత కల్గివారు ఈనెల 7లోగా దరఖాస్తు చేసుకోవాలని.. పూర్తి వివరాలకు 8978375155 నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

భైంసా కేజీబీవీలో..

భైంసాటౌన్: పట్టణంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో ఇంగ్లిష్(సీఆర్‌టీ), గణితం(పీజీసీఆర్టీ) సబ్జెక్టులు బోధించేందుకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ఎస్‌ఓ జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సీఆర్టీ పోస్టుకు బీఈడీ, డిగ్రీలో ఇంగ్లిష్ లిటరేచర్.. పీజీ సీఆర్టీ పోస్టుకు ఎంఎస్సీ, బీఈడీ చేసినవారు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల10లోగా కేజీబీవీలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ముధోల్‌లో..

ముధోల్: మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన కళాశాలలో భౌతికశాస్త్రం, గణితశాస్త్రం బోధించేందుకు మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ గుడి పద్మ పేర్కొన్నారు. అతిథి అధ్యాపక పోస్టుల కోసం ఈనెల 9వరకు టీటీడబ్ల్యూయూఆర్‌జీసీ బాలికల కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో 60శాతం ఉత్తీర్ణత, బీఎడ్, టెట్ అర్హత కలిగి ఉండాలన్నారు. మెరిట్, డెమో, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తామని.. పూర్తి వివరాలకు కళాశాలలో సంప్రదించాలని కోరారు.

ఆసుపత్రి ఏర్పాటుకు వినతి

కుంటాల: మండలకేంద్రంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని శుక్రవారం గ్రామస్తులు తహసీల్దార్ కార్యాలయంలో డీటీ నరేశ్‌గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలో ఉన్న 40వేల జనాభాకు సరిపడా వైద్యం అందడం లేదని.. సమస్య పరిష్కరించాలని కోరినా ఎమ్మెల్యే రామారావు పటేల్ పట్టించుకోలేదని మాజీ సర్పంచ్ సమత వెంకటేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల 9,10,11 తేదీల్లో బస్టాండ్ ప్రాంతంలో రిలేదీక్షలు, ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని వినతిపత్రంలో పేర్కొన్నారు. దొనికెన వెంకటేశ్, లక్ష్మణ్, శ్రీరాం గజేందర్, రమేశ్, నితిన్, పొట్ట రవి, రమేశ్ తదితరులు ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించండి

- ఎమ్మెల్యే రామారావు పటేల్
- పలు అభివృద్ధి పనులకు భూమిపూజ

ముధోల్: పరిశుభ్ర వాతావరణంలో వంట చేసి విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో రూ.80 లక్షలతో గాంధీచౌక్ నుంచి మహాలక్ష్మీ అలయం వరకు సీసీరోడ్డు, సాయిమాధవ్‌కాలనీలో సీసీరోడ్డు, డ్రెయినేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం ఆష్ట గ్రామంలో రూ.4లక్షలతో చేపట్టే సీసీరోడ్డు, డ్రెయినేజీ, స్కూల్ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామంలోని ఎత్తిపోతల పథకం సందర్శించి.. మరమ్మతులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా ఇద్దరికి సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు. జెడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లి జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆ తర్వాత విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం రామాలయంలో పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఎంఈవో రమణారెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు కోరి పోతన్న, పీఏసీఎస్ డైరెక్టర్ ధర్మపురి సుదర్శన్, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీ నర్సాగౌడ్, మాజీ ఎంపీటీసీ దేవోజీ భూమేశ్, నాయకులు తాటివార్ రమేశ్, ధర్మపురి శ్రీనివాస్, పట్టిపురం సతీశ్‌రెడ్డి, సప్పటోళ్ల పోతన్న, బత్తినోళ్ల సాయి, మోహన్‌యాదవ్, గడ్డం అనిల్ తదితరులు ఉన్నారు.



ముధోల్ : ఆష్ట జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎమ్మెల్యే

'నేను చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు'

భైంసారూరల్: గత పదేళ్లలో నేను చేసిన అభివృద్ధి నియోజకవర్గ ప్రజలకు తెలుసని ముధోల్ మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేగాం గ్రామంలో తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం భైంసాలో ఎమ్మెల్యేతోపాటు ఆయన అనుచరులు తనపై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ధార్ కుభీర్‌లో వంతెనకు, అందకూర్ నుంచి పెంచికల్‌పాడ్ వరకు రోడ్డు పనులకు తన హయాంలోనే నిధులు మంజూరయ్యాయని వివరించారు. తాను తెచ్చిన నిధులకు ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ముహూర్తం చేశారని వివరించారు. దేవుని మీద ప్రమాణం చేసి తన హయాంలో అభివృద్ధి జరగలేదని చెప్పాలన్నారు. అసత్య ఆరోపణలకు భయపడేది లేదని.. మరింత కష్టపడి ప్రజా సేవ చేస్తానని తెలిపారు.



మాట్లాడుతున్న విఠల్‌రెడ్డి

'పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే లెప్రసీ సర్వే'

నిర్మల్‌చైన్‌గేట్: ఆశవర్కర్ల పెండింగ్ బిల్లులు చెల్లిస్తేనే లెప్రసీ సర్వే చేపట్టాలని నిర్ణయించినట్లు ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి.సుజాత అన్నారు. సీఐటీయూ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా నాయకురాలు చంద్రకళ అధ్యక్షతన టీఎన్జీఓ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు, చెల్లించాలని కోరుతూ ఈనెల 10న చలో హైదరాబాద్ తలపెట్టినట్లు పేర్కొన్నారు. విజయ, ఇంద్రమాల, అనసూయ, సుగుణ, కమల, శ్యామల, లక్ష్మి, సులోచన, నంద, లత పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల నిరసన

నిర్మల్‌చైన్‌గేట్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఐదో రోజుకు చేరింది. జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ముందు చేపట్టిన దీక్ష శిబిరం వద్ద శుక్రవారం మధ్యాహ్న భోజన కార్మికులు కళ్లు మూసుకుని నిరసన తెలిపారు. సమస్యలు పరిష్కరించే వరకు రిలే దీక్షలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మొనవ్వ, రజిత, భాగ్య, చిట్యాల, లక్ష్మి, హంస, మానస, ఉమ, ప్రమీల, అన్ని మండలాల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.



కళ్లు మూసుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

అకాల వర్షం.. రైతన్నకు నష్టం

లోకేశ్వరం: మండలంలోని రాజూరా, మన్మద్, పోట్‌పల్లి(ఎం), లోకేశ్వరం, పుస్పూర్, హవర్గ, బిలోలి, అబ్దుల్లాపూర్, రాయపూర్‌కాండ్లీ, ధర్మోరా, పంచగుడి, ఎడ్థూర్, గడ్‌చాంద తదితర గ్రామాల్లో శుక్రవారం మధ్యాహ్నం ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. మొక్కజొన్న, వరి, జొన్న పంటలతోపాటు కేంద్రాల్లో ధాన్యం తడిసిపోయింది.

కుంటాల: మండలంలోని కల్లూరు, అందాకూరు, పెంచికల్‌పాడ్, అంబకంటి, ఓలా, లింబా(కె), లింబా(బి), సూర్యాపూర్, దౌనెల్లి గ్రామాల్లో శుక్రవారం సాయంత్రం వర్షం కురిసింది. ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్లు కప్పి జాగ్రత్త పడ్డారు. సేకరణకు సిద్ధంగా ఉన్న చేన్లలోని పత్తి తడిసింది. కుంటాల ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పల మధ్య వర్షపునీరు నిలిచింది.



లోకేశ్వరం: పిప్రిలో నేలకొరిగిన మొక్కజొన్న

వైద్యసేవలపై అవగాహన

ఖానాపూర్: ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ వంశీమాధవ్ పేర్కొన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆసుపత్రిలో దీర్ఘకాలిక వ్యాధులకు అందించే సేవలపై అవగాహన కల్పించారు. వైద్యులు, సిబ్బంది వంశీ, ఉపేందర్, సందీప్, రాంచందర్, వేణుగోపాలకృష్ణ ఉన్నారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోశ్, కమిషనర్ మనోహర్, పాలకవర్గం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు, సిబ్బందికి వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యపరీక్షలు చేసి మందులను అందజేశారు.

'సీపీఎస్ రద్దుపై గళమెత్తండి'

భైంసాటౌన్: సీపీఎస్ రద్దుపై అసెంబ్లీలో గళమెత్తాలని సీపీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కష్టారావు కోరారు. శుక్రవారం ఎమ్మెల్యే రామారావు పటేల్‌ను పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి కోరారు. శాసనసభ శీతాకాల సమావేశాల్లో ఈ విషయమై మాట్లాడాల్సిందిగా కోరారు. రాష్ట్రంలో రెండు లక్షలకుపైగా ఉద్యోగ, ఉపాధ్యాయులు సీపీఎస్ కారణంగా ఇబ్బంది పడుతున్నారని.. ఉద్యోగ విరమణ అనంతర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు.

దత్తాత్రేయస్వామి జాతర

ఖానాపూర్: మండలంలోని బాదన్‌కుర్తి పంచాయతీ పరిధిలోని చింతల్‌పేట్ దత్తాత్రేయ స్వామి ఆలయ జాతర మహోత్సవం శుక్రవారం నిర్వహించారు. అర్చకులు బొమ్మెన రాజశేఖర్‌శాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్య హవచనం, అంకురార్పన, పూర్ణాహుతి తదితర పూజలు చేశారు. జాతరకు భక్తులు తరలిరాగా.. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాఅన్నదానం నిర్వహించారు.

విద్యార్థులకు ఓపెన్ హౌస్

నిర్మల్‌టౌన్: పట్టణంలోని వాసవి హైస్కూల్ విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ నిర్వహించారు. ఆయుధాలు, బాంబు డిస్పోజల్, సామగ్రి వినియోగం, డయల్100 గురించి వివరించారు. రిజర్వు ఇన్‌స్పెక్టర్ రామ్ నిరంజన్, బాంబు స్క్వాడ్ టీం రమేశ్, రమణ, ఉపాధ్యాయులు ఉన్నారు.

విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

భైంసాటౌన్: హైదరాబాద్‌లో ఈనెల 1న జరిగిన మాలల సింహగర్జన సభకు నియోజకవర్గం నుంచి తరలివచ్చి విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ విశ్రాంతిభవనంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం తాలూక అధ్యక్షుడు శంకర్ చంద్రే, నాయకులు గంగాధర్ జాడే, గిరిధర్ జంగ్మే తదితరులున్నారు.

కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు

నర్సాపూర్(జి): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని డీసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరిరావు.. కార్యకర్తలకు సూచించారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భీంరెడ్డి, సమత ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం ఇంద్రకరణ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లేశ్, నాయకులు కొండ్ర రమేశ్, ఉమామహేశ్వర్, బర్కుంట రమేశ్, సాగర్, రాజు, మైనార్టీలు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి, బోరిగాం, మునిపెల్లి తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. నిర్మల్ ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, ఏఎంసీ వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్, బొమ్మన మధు, అతీశ్, వినోద్, వివేక్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

సారంగపూర్: ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్‌దే పైచేయి అని సారంగపూర్ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హాదీ అన్నారు. సారంగపూర్ మార్కెట్ యార్డు ఆవరణలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. రాజ్‌మహ్మద్, నాగయ్య, దేవిశంకర్, అహ్మద్, విలాస్‌రావు, రాజు ఉన్నారు.

దిలావర్‌పూర్: కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా మండలంలోని న్యూలోలంలో సీఎం చిత్రపటానికి డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిస్తున్న సర్కారుపై విమర్శలు మానుకోవాలని ప్రతిపక్షాలకు సూచించారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. దేవేందర్‌రెడ్డి, కట్కం రాజారెడ్డి, అర్గుల రమణ, పొల్దె అనిల్, కోడె నవీన్, కదిలి ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్రావు, మాజీ సర్పంచ్ ఒడ్నం సవిత కృష్ణ పాల్గొన్నారు.



నర్సాపూర్(జి)లో క్షీరాభిషేకం చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, పక్కన నాయకులు

అపరిచితులకు వివరాలు చెప్పొద్దు

లక్ష్మణచాంద: అపరిచితులు ఫోన్ చేస్తే ఆధార్, బ్యాంక్ , ఓటీపీ తదితర వివరాలేవీ చెప్పొద్దని ఎస్సై సుమలత అన్నారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని బాబాపూర్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. లాటరీ తగిలిందని.. మీ కుటుంబసభ్యులు డ్రగ్స్ కేసుల్లో ఇరుక్కున్నారని ఫోన్ వస్తే వెంటనే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆపద వస్తే ఆందోళన చెందకుండా డయల్ 100కు ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. పీసీలు అశోక్, సంతోష్, మధు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్సై సుమలత

వైకుంఠ రథం అందజేత

లక్ష్మణచాంద: అయిండ్ల భీంరెడ్డి(ఏబీఆర్) ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.2.55 లక్షలతో తయారు చేయించిన వైకుంఠ రథాన్ని(అంత్యక్రియలకు ఉపయోగించే వాహనం) శుక్రవారం మండలంలోని మునిపెల్లి గ్రామానికి విరాళంగా అందించారు. ఉమ్మడి రాష్ట్రంలో డిప్యూటీ స్పీకర్‌గా పని చేసిన అయిండ్ల భీంరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అయిండ్ల భూపాల్‌రెడ్డి-గీతాంజలి, కుమార్తెలు-అల్లుళ్లు వైద్యురాలు పత్తిరెడ్డి స్వర్ణారెడ్డి-విజయభాస్కర్‌రెడ్డి, వంగ జ్యోతి-సుభాశ్‌రెడ్డి, పత్తిరెడ్డి శైలజ-వేణుగోపాల్‌రెడ్డి నిధులు సమకూర్చి వాహనాన్ని వీడీసీకి అందించారు. వెంకట్‌రెడ్డి, పోచమ్మల ప్రశాంత్, కొయ్యల మధురెడ్డి, చిన్నారుట్ల రాజు ఉన్నారు.



వైకుంఠ రథం వద్ద గ్రామస్తులు